గుట్టలో లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణసేవ

స్ఫటిక లింగేశ్వరుడికి రుద్రాభిషేకం చేస్తున్న పురోహితుడు

యాదగిరిగుట్ట, ఏప్రిల్29 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి నిత్య కల్యాణ సేవ నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవ జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు నిర్వహించారు. లక్ష్మీ సమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా కల్యాణతంతు జరిపించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహులు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. అనుబంధ రామలింగేశ్వర స్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్ఫటిక లింగేశ్వరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ. 27,13,456 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలి

● జిల్లా వ్యవసాయాధికారి అనూరాధ

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి అనూరాధ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 29 : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని జిల్లా వ్యవసాయాధికారి అనూరాధ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి, సాధువెల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు రికార్డులను పరిశీలించి ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు వెంకట్రావ్, ప్రణయ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

5.30 లక్షల నగదు పట్టివేత

వలిగొండ : నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

వలిగొండ, ఏప్రిల్29 : వాహనాల తనిఖీల్లో భాగంగా సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తా వద్ద పోలీసులు 2.80 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన ఏనుగు నరేందర్‌రెడ్డి అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా తొర్రూరు చౌరస్తా వద్ద ఆపి తనిఖీ చేశారు. తనిఖీలో నగదు పట్టుబడినట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు. అలాగే మరో వ్యక్తి నుంచి రూ.5 వేల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

రామన్నపేట : ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని సిరిపురం చౌరస్తాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా మహేశ్ అనే వ్యక్తి రామన్నపేట నుంచి వలిగొండ వైపు బైక్‌పై వెళ్తుండగా ఆపి తనిఖీ చేయగా అతని వద్ద రూ.2.50 లక్షలు పట్టుబడినట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పూర్ గ్రామ శివారులో సోమవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జలాల్‌పూర్ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

తాగునీటికి కొరత లేకుండా చూడాలి

● ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుధీర్‌రెడ్డి

బొమ్మలరామారం, ఏప్రిల్ 29 : వేసవిలో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఆయన అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగొలు కేంద్రాల వద్ద రైతులకు నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాలలో చేపట్టిన పనులను పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ త్రివిక్రమ్ రావు, వైస్ ఎంపీపీ గొడుగు శోభాచంద్రమౌళి, ఎంపీటీసీలు బోయిని లత, భూలి, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాశ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

మోత్కూరు, ఏప్రిల్ 29 : కార్యకర్తల కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కూసంపల్లి నర్సయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అంద చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, మేఘారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 29 : మృతుడి కుటుంబానికి ముదిరాజ్ సంఘం యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు వంగపల్లి అరుణ్‌కుమార్ ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన గ్యార శ్రీను ఇటీవల మృతి చెందగా, సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురంలో గడ్డం శోభ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. సోమవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఉప సర్పంచ్ మారుపాక అంజయ్య పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి సానుభూతి తెలిపారు.

హోటళ్లలో పరిశుభ్ర ఆహారాన్ని అందించాలి

● జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 29 : హోటళ్లలో పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి హెచ్చరించారు. సోమవారం పట్టణ పరిధిలోని బైపాస్‌లో గల పలు హోటళ్లను ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్‌కల్యాణ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు, వంటగదిని పరిశీలించారు. పలు హోటళ్ల నుంచి ఆహార శాంపిళ్లు సేకరించి హైదరాబాద్‌లోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. శాంపిళ్లు కల్తీ అని తేలినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ హోటళ్లను తనిఖీ చేసి 10 హోటళ్లకు రూ.2,50,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

ఫుడ్ లైసెన్సులు రెన్యూవల్ చేయించాలి

భువనగిరి కలెక్టరేట్ : ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం ప్రకారం జిల్లాలో ఆహార పదార్థాలకు సంబంధించిన హోటళ్లు, టీ స్టాళ్లు, కిరాణాషాపులు, రైస్ మిల్లులు, బేకరీలు, స్వీట్‌హౌస్‌లు, పాల వ్యాపారులు, ఇతర చిన్న పెద్ద వ్యాపారస్తులు ఫుడ్ లైసెన్స్‌లు రెన్యూవల్ చేయించాలని, లైసెన్స్ లేనివారు కొత్తగా తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి సుమన్ కళ్యాణ్ సోమవారం తెలిపారు. నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్‌లను ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చన్నారు. కల్తీ ఆహార పదార్థాలు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆహార పదార్థాలపై తయారీ, ఎక్స్‌పైరీ తేదీలతోపాటు కంపెనీ పేరు, అడ్రస్ ఉండాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఫుడ్ లైసెన్స్ తీసుకోనట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎల్ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 29 : మండలంలోని మెహర్‌నగర్‌కు చెందిన పబ్బు భారతమ్మకు వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2.70 లక్షల ఎల్ఓసీని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీలత, గ్రామ శాఖ అధ్యక్షుడు కోట సురేందర్, నాయకులు కళ్లెం సాయిలు, కుందారపు మల్లేశ్‌యాదవ్, భాస్కర్, రజిత, కృష్ణ పాల్గొన్నారు.

ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్లేశ్

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 29 : ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పిల్లాయిపల్లికి చెందిన కుతాడి మల్లేశ్‌ను నియమించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్, ఉపాధ్యక్షుడు శీలమర్తి శేఖర్, ప్రధాన కార్యదర్శి నల్లగొండ శ్రీనివాస్, కోశాధికారి బదనాపురం రఘుకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ పల్టీ.. వ్యక్తి మృతి

వలిగొండ, ఏప్రిల్ 29 : ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని అరూరు గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దేశపాక యాదగిరి(26) భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. తోటి కార్మికులతో కలిసి ఆత్మకూర్(ఎం) మండలం లింగరాజుపల్లిలో ఇంటి నిర్మాణ పనులను ముగించికొని ఇంటికి తిరిగి వెళ్తుండగా అరూరు సమీపంలో ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

పోచంపల్లి అంగన్‌వాడీలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 29 : ఐదేండ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ-2లో విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలో చిన్నారులు మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని, ప్రభుత్వం ఉచితంగా పౌష్టికాహారం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శోభ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు భువనగిరి మండల సమావేశం

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 29 : స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరుకావాలని సూచించారు.

నేడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పర్యటన

బీబీనగర్, ఏప్రిల్ 29 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ మంగళవారం పర్యటించనున్నట్టు ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేమాలని కోరారు.

కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌కు వెళ్లే దారి వెంట శివాలయం, శివాజీ యూత్‌క్లబ్ కార్యాలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి సోమవారం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలను మంజూరు చేసిన ట్రాన్స్‌కో డీఈ దంతూరి మల్లికార్జున్‌గౌడ్‌కు శివాజీ యూత్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

● ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఉష

కూలీలతో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఉష

భువనగిరికలెక్టరేట్, ఏప్రిల్ 29 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేసే ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఉష సూచించారు. సోమవారం మండలంలోని వడపర్తి, హన్మాపూర్‌లో పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఏపీడీ శ్యామల, ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు జుబేర్, శివారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు నివేదిత, రాజమణి, ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్, సునంద పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు నీడతోపాటు మంచినీటి వసతి కల్పించాలని ఎంపీడీఓ నిరంజన్‌వలీ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ నిత్యం పని కల్పించాలన్నారు. కూలీలంతా ప్రతిరోజూ పనికి వెళ్లాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేశ్, ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్‌కు కొండంత బలం

● ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భిక్షం

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 29 : కొంతమంది నాయకులు తమ స్వార్థం కోసం బీఆర్ఎస్ పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, కార్యకర్తలే బీఆర్ఎస్‌కు కొండంత బలమని ఆ పార్టీ సంస్థాన్‌నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఉన్నత పదవులు అనుభవించిన వారు ప్రభుత్వం మారి నాలుగు నెలలు గడవక ముందే పార్టీని వీడడం సిగ్గుచేటు అని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపొందడం ఖాయమన్నారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేశ్, బాకారం నాగరాజు, చిలువేరు వెంకటేశ్, చంద్రశేఖర్, సత్తయ్య, ఉప్పల ఆంజనేయులు, చింతకింది ఉషయ్య, జాని, రాములు, స్వామి, సందీప్ పాల్గొన్నారు.

మేడే వాల్‌పోస్టర్ విడుదల

ఆలేరు రూరల్ : కొలనుపాకలో వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఇప్టూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

ఆలేరు రూరల్, ఏప్రిల్ 29 : మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మేడేను జరుపుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొలనుపాకలో శక్తి హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం హిందూ ఫాసిస్ట్ విధానాలు అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు గుండె బాలనర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యాక్షుడు పిల్లి శంకర్ కోరారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మేడే వేడుకల వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్రం కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, నర్సింహ, వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, ఏప్రిల్ 29 : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన మండారి నరేశ్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, ఏసు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేశ్, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల

భక్తిశ్రద్ధలతో బీరప్ప కల్యాణం

● పూజల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేశ్

భువనగిరికలెక్టరేట్, ఏప్రిల్ 29 : మండలంలోని అనంతారంలో బీరప్పకామరాతి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సామల వెంకటేశం, మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు ర్యాకల శ్రీనివాస్, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి, కుతాడి సురేశ్, వల్లపు విజయ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు మధిర మల్లేశం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నీర్నెములలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, ఏప్రిల్ 29 : వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ సాగర్ల ఐలమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ హయాంలోనే అందరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, పోతరాజు సాయి, జాడ సంతోష్, బత్తుల వెంకటేశం, ఆవుల నరేందర్, బొల్లం సతీశ్, ఆవుల శ్రీధర్, జెట్టి శివప్రసాద్, ఆవుల లక్ష్మీనారాయణ, బొజ్జ కోటమ్మ పాల్గొన్నారు.

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు భేష్

● చేనేత వస్త్రాలను పరిశీలించి నిర్ద్ బృందం

పోచంపల్లి చేనేత సహకార సంఘంలో ఇక్కత్ వస్త్రాలను పరిశీలిస్తున్న నిర్ద్ బృందం

భూదాన్‌పోచంపల్లి, ఏప్రిల్ 29 : అంతర్జాతీయంగా పేరు గాంచిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో బాగున్నాయని ఎన్ఐఆర్‌డీ(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్)విద్యార్థుల బృందం అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలోని చేనేత సహకార సంఘంలో చేనేత వస్త్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వీవింగ్, డైయింగ్, కండెలు చుట్టడం, చేనేత మగ్గాలు, వస్త్రాల తయారీ విధానాలను పరిశీలించారు. గ్రామాల్లో కులవృత్తులు ఎలా కొనసాగుతున్నాయనే అంశాలపై ఆరా తీశారు. చేనేత కార్మికుల జీవన స్థితిగతులు, మార్కెటింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా మేనేజ్‌మెంట్ కోర్సులకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ హైమావతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ దేవప్రియ, ప్రాజెక్ట్ ఆఫీసర్ మాధవ, చేనేత సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

● సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 29 : భువనగిరి పార్లమెంట్ బరిలో సీపీఎం అభ్యర్థిగా జహంగీర్ పోటీకి సిద్ధంగా ఉన్నాడని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువనగిరిలోని బంజారాహిల్స్‌లో గల సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎంపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దన్నారు. ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు భువనగిరి ఎంపీ స్థానం నుంచి పోటీలో ఉన్నట్లు తెలిపారు. వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య శక్తుల నుంచి సీపీఎంకు సంపూర్ణ మద్దతు ఉన్నట్లు చెప్పారు. భువనగిరి నుంచి పోటీలో ఉన్న ప్రధాన పార్టీల్లో సీపీఎం ఒకటి అన్నారు. మతతత్వ బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. సమావేశంలో నాయకులు పాలడుగు భాస్కర్, కొండమడుగు నర్సింహ, దాసరి పాండు, బట్టుపల్లి అనూరాధ పాల్గొన్నారు.

తిరుమలేశ్‌కు సన్మానం

తిరుమలేశ్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంరెడ్డి

రాజాపేట,